మళ్లీ కారుదే సర్కారు

- పొరపాటున కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేస్తే బతుకులు ఆగం
- ఢిల్లీలో ఓ మాట.. గల్లీలో మరో మాట
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- హుస్నాబాద్‌ను మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా
- ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

అక్కన్నపేట, నవంబర్ 1: ఎన్నికలు ఏవైనా గెలుపు బీఆర్ఎస్‌దేనని, వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి అఖండ విజయాన్ని అందించాలని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని నందారం, కపూర్‌నాయక్‌తండా, తురుకవానికుంట, పోతారం(జే), ధర్మారం, మసిరెడ్డితండా, మల్‌చెర్వుతండా, రేగొండ, గోవర్ధనగిరి, బొడిగపల్లి గ్రామా ల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఎన్నికలప్పుడు వచ్చిపోయే పార్టీలతో జాగ్రత్తగా ఉండాలన్నారు. పొరపాటున కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు వేస్తే మన బతుకులు ఆగం అవుతాయన్నారు. మన చావు మనమే కొని తెచ్చుకున్నట్లు ఉంటుందన్నారు. అప్పుడు మన పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా ఉంటుందని తెలిపారు. ఆ పార్టీలు ఢిల్లీలో ఓ మాట, గల్లీలో ఓ మాట మాట్లాడుతూ మోసాలు చేస్తాయన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను మళ్లీ ఢిల్లీ గులాంల చేతుల్లోకి పోనివ్వకుండా గస్తీ చేపట్టాలన్నారు. ఇందుకోసం బాగా, ఆలోచించి, కారు గుర్తుకు ఓటేసి, భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు. హ్యాట్రిక్‌గా ప్రభుత్వ ఏర్పాటులో అందరం భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కానీ, ప్రతిపక్షాల మాయ మాటలు విని నమ్మితే మోసపోయి గోస పడుతామన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతు కావాలన్నారు. ఆ పార్టీలకు ఓటుతో గుణపాఠం చెప్పాలని హితవు పలికారు. ఒకప్పుడు కనీస మౌలిక వసతులు లేని, గ్రామాలు నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాయన్నారు. ఈ అభివృద్ధిని నిరంతరం కొనసాగించేందుకు బీఆర్ఎస్‌కే ఓటు వేయాలని సూచించారు. మూడోసారి తనను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపెడుతానన్నారు. కాగా, గ్రామాల్లో ఉద్యమ పార్టీ బీఆర్ఎస్‌కు ఆదరణ వెల్లువెత్తుతున్నది. ఉప్పెనలా ప్రచారం కదిలింది. డప్పుచప్పుళ్లు, మంగళహారతులు, బోనాలు, కోలాటాలుతో మహిళలు, గ్రామస్తులు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, ఎంపీపీ మాలోతు లక్ష్మీబీలూనాయక్, జడ్పీటీసీ భూక్యమంగ, నేషనల్ లేబర్ కోఆపరేటివ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడబోయిన రజిని, మండల ఇన్‌చార్జులు మ్యాక నారాయణ, కాసర్ల అశోక్ బాబు, లింగాల సాయన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలోతు బీలూనాయక్, రామచంద్రం, పెండెల రమాదేవి, రైతుబంధు మండల అధ్యక్షుడు కందుల రాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నందారంలో ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్

గోవర్ధనగిరిలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గ్రామస్తులు

సతీశ్ కుమార్‌ను గెలిపించండి

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 1 : హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత కోరారు. పట్టణంలోని ఆరో వార్డులో బుధవారం బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. మరోమారు బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కౌన్సిలర్లు కొంకట నళినీదేవి, వాల సుప్రజ, గూళ్ల రాజు, బొజ్జ హరీశ్, కోఆప్షన్ సభ్యుడు అయూబ్, మాజీ కౌన్సిలర్లు లక్ష్మణ్ నాయక్, సారయ్య, బీఆర్ఎస్ నాయకులు దేవేందర్, భూపతిరెడ్డి, రవీందర్, స్వరూప, రజిత, నవీన్, దేవేందర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పట్టణంలోని ఆరో వార్డులో ప్రచారం చేస్తున్న వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత

'దుండగులను కఠినంగా శిక్షించాలి'

చిగురుమామిడిలో అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిగురుమామిడి, నవంబర్ 1: బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై కత్తితో దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో నాయకులు బుధవారం తహసీల్ కార్యాలయంలో ఆర్ఐలు పూదరి రాజు, శైలజకు వినతి పత్రం అందజేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తుందనే అక్కసుతోనే దుండగులు పార్టీ అభ్యర్థిపై దాడికి పాల్పడ్డారని మండిపడ్డారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ పెనుకుల తిరుపతి, సుందరగిరి ఎంపీటీసీ మేడబోయిన తిరుపతి, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి కల్వల రాజేశ్వర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు, గ్రామాధ్యక్షుడు కల్వల సంపత్ రెడ్డి, నాయకులు నాగేళ్లి రాజిరెడ్డి, రాచకొండ సంపత్ తదితరులున్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

సైదాపూర్, నవంబర్1: మండలంలోని వెన్నంపల్లి, వెన్కేపల్లి,ఆకునూర్ సబ్‌స్టేషన్‌ల పరిధిలో గురువారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ కమలేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, వినియోగదారులు గమనించాలని సూచించారు.

వాహన తనిఖీలు

వీణవంక, నవంబర్ 1: ఎన్నికల నేపథ్యంలో మండలంలోని చల్లూరు గ్రామంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. జమ్మికుంట రూరల్ సీఐ కిశోర్, వీణవంక ఎస్ఐ ఆసిఫ్, ఇల్లందకుంట ఎస్ఐ రాజ్‌కుమార్ చల్లూరు గ్రామంలో వాహన తనిఖీల్లో భాగంగా ఆర్టీసీ బస్‌లతో పాటు, ప్రైవేట్ వాహనాలు లారీలు, ఆటోలు, ట్రాలీలు, బైక్‌లు తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని వారికి జరిమానా విధించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా వాహన తనిఖీలు చేపట్టినట్లు సీఐ కిశోర్ తెలిపారు.

వ్యాసరచన పోటీల్లో డార్విన్ విద్యార్థుల ప్రతిభ

చిగురుమామిడి, నవంబర్ 1: దేశంలోని ప్రముఖ వ్యాపార సంస్థ టాటా బిల్డింగ్ ఇండియా ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో డార్విన్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారు. 'వ్యర్థాల నియంత్రణ, రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడానికి అనుసరించవలసిన ఐదు అలవాట్లు' అనే అంశం పోటీలు జరుగగా, విద్యార్థులు పాల్గొని మెడల్స్, సర్టిఫికెట్ అందుకున్నారు.

'సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి'

సైదాపూర్: రాయికల్‌లో ప్రచారం చేస్తున్న వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి

సైదాపూర్, నవంబర్1: హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి కోరారు. బుధవారం మండలంలోని రాయికల్‌గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్‌తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. రైతన్నలకు ఉచిత కరెంటు ఇచ్చిన బీఆర్ఎస్‌కే ఓటు వేసి గెలిపిద్దామన్నారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ రావుల ప్రకాశ్‌రెడ్డి, రాయికల్ గ్రామాధ్యక్షుడు గడిపె శ్రీనివాస్, వార్డు సభ్యుడు కొలకాని విజయ్, నాయకులు తిరుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రవీణ్, ఐలయ్య, అంజి, అశోక్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

'గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం'

సైదాపూర్, నవంబర్1: గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని రాంచంద్రాపూర్ సర్పంచ్ రేగుల సుమలతాఅశోక్, ముదిరాజ్‌మహాసభ మండలాధ్యక్షుడు రేగుల అశోక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాంచంద్రాపూర్ గ్రామాభివృద్ధిలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు. అలాగే వంద శాతం సబ్సిడీపై చేపపిల్లల పంపిణీతో గ్రామంలోని మత్స్యకార్మికుల ఉపాధి మెరుగుపడిందని హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలు తీసుకువచ్చిన బీఆర్ఎస్‌కే ప్రజాధారణ ఉంటుందని తెలిపారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా వొడితల సతీశ్‌కుమార్ గెలుపునకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు.

బీఆర్ఎస్ మహిళా నాయకుల ప్రచారం

చిగురుమామిడి : గాగిరెడ్డిపల్లెలో కరపత్రాలు అందజేస్తూ ప్రచారం చేస్తున్న ఎంపీపీ, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు

చిగురుమామిడి, నవంబర్ 1: మండలంలోని గాగిరెడ్డి పల్లెలో బీఆర్ఎస్ హుస్నాబాద్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్ తరపున బీఆర్ఎస్ గ్రామ మహిళా విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ కొత్త వినీతాశ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు అందె సుజాత హాజరయ్యారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను మహిళలకు అందజేశారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్‌ను మూడోసారి గెలిపించాలని కోరారు. వీరి వెంట బీఆర్ఎస్ మహిళా గ్రామాధ్యక్షురాలు రజిత, సర్పంచ్ సన్నీల్ల వెంకటేశం, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు కల్వల సంపత్ రెడ్డి, మండల నాయకుడు కల్వల రాజేశ్వర్ రెడ్డి, వార్డు సభ్యురాలు సువర్ణ, మహిళా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

సైదాపూర్, నవంబర్ 1: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎంఈవో కేతిరి వెంకటనర్సింహారెడ్డి సూచించారు. మండలంలోని ఆకునూర్ జడ్పీ హెచ్ఎస్ మైదానంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్‌జీఎఫ్ వాలీబాల్ క్రీడలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడల్లో రాణించే వారికి భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు. ఎస్ఐ ఆరోగ్యం మాట్లాడుతూ, వాలీబాల్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాకారులు జాతీయస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం వాలీబాల్ పోటీల విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో కరీంనగర్ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి పోతన శ్రీనివాస్, సిరిసిల్ల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి దేవత ప్రభాకర్, జగిత్యాల ఎస్‌జీఎఫ్ కార్యదర్శి రామ్‌నాయక్‌తో పాటు పెటా నాయకులు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.